SATTVA
TRUST, IT'S WHAT WE BUILD

మహా సిటీ
నమస్తే NRI .నెట్
The Global Digital Telugu News Paper for NRI's
ఆగస్టు, 2026 సంపుటి 16 , సంచిక 3
www.namastenri.net
North America - Singapore - Dubai - UAE - UK - Malaysia - Australia.. etc

SATTVA
TRUST, IT'S WHAT WE BUILD

www.sattvagroup.com

SATTVA
TRUST, IT'S WHAT WE BUILD.

A luxurious getaway that's exclusively yours.

# COMING SOON

THOUGHTFULLY CURATED RESIDENCES




ENQUIRE NOW:

RERA APPROVED | sales.hyd@sattvagroup.in

CREDAI HYDERABAD | A CRISIL 'AA' stable rated company founding member IGBC | An ICRA 'AA' stable rated company ISO 9001, 14001 & 18001 certified

Corporate Office: Sattva Group, Sattva Windsor, No. 3, Ulsoor Road, Bengaluru - 560 042, Karnataka, India. | Toll-Free Number 1800 121 33 44

Bengaluru | Hyderabad | Mumbai | Pune | Kolkata
Chennai | Goa | Coimbatore

Disclaimer: The creative is purely conceptual in nature and is by no means a legal offering. The promoters reserve the right to change, delete or add any features, specifications mentioned herein. Terms and conditions apply.




SATTVA
LAKERIDGE
Neopolis, Kokapet

RERA Number: P02400006230, P02400006231

6 towers I G+37 floors I 3, 4 & 5 BHK residences

Enquire now:

CREDAI HYDERABAD
A CRISIL 'AA' stable rated company founding member - IGBC
An ICRA 'AA' stable rated company ISO 9001, 14001 and 18001 certified

Corporate Office: Sattva Group, Sattva Windsor, No.3, Ulsoor Road, Bengaluru - 560 042, Karnataka, India
Toll Free Number: 1800 121 33 44
Bengaluru I Hyderabad I Mumbai I Pune I Kolkata I Chennai I Goa I Coimbatore

Disclaimer: The creative is purely conceptual in nature and is by no means a legal offering. The promoters reserve the right to change, delete or add any features, specifications mentioned herein. Terms and conditions apply.

+91 89716 29911
sales.hyd@sattvagroup.in




మహా సిటీ

# నమస్తే NRI .నెట్

The Global Digital Telugu News Paper for NRI's

ఆగస్టు, 2026 సంపుటి 16 , సంచిక 3

www.namastenri.net

North America - Singapore - Dubai - UAE - UK - Malaysia - Australia.. etc






ఈ క్రీడా విజేతలు రాబోయే తరాలకు గొప్ప స్ఫూర్తి.. క్రీడాకారులతో ప్రధాని నరేంద్ర మోదీ 4వ పేజీలో...



ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా విశాఖపట్నం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవం 8వపేజీలో...



ఘనంగా జరిగిన ఆటా మహాసభలు 14వ పేజీలో...



వైభవంగా సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాలు పాల్గొన్న ముఖ్యమంత్రి, మంత్రులు 7 వ పేజీలో...



'ఇరుముడి' లో రెండు రకాల లుక్స్‌తో రవితేజ18 వ పేజీలో...




షార్లెట్‌లో వైభవంగా TTA మెగా వేడుకలు... 16 వ పేజీలో...

నమస్తే NRI .నెట్





# ఐఐటీ ఢిల్లీ స్నాతకోత్సవ వేడుకల్లో ప్రధాన మంత్రి మోదీ

ఘనంగా జరిగిన ఐఐటీ ఢిల్లీ స్నాతకోత్సవ వేడుకల్లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన విద్యార్థులను ఉద్దేశించి చేసిన ప్రసంగంపై గోల్డ్ మెడల్ విజేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దేశ ప్రధానితో మాట్లాడుతున్నట్లు కాకుండా, తమ కాలేజీకి చెందిన ఒక సీనియర్‌తో ముచ్చటించిన అనుభూతి కలిగిందని వారు ప్రశంసలు కురిపించారు. ఈ ప్రతిష్టాత్మక స్నాతకోత్సవ వేడుకలో ప్రధాని మోదీ స్వయంగా పట్టాలు అందుకున్న యు-ువతను అభినందించారు.

ఐఐటీ ఢిల్లీ 57వ స్నాతకోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రధానమంత్రి నరేంద్రమోదీ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పలు ప్రతిష్మాత్మక పురస్కారాలను ప్రదానం చేశారు. విద్యార్థులకు రాష్ట్రపతి స్వర్ణ పతకం, డైరెక్టర్ స్వర్ణ పతకం, శంకరదయాళ్ శర్మ స్వర్ణ పతకం వంటి అవార్డులను ప్రధాని అందజేశారు. అనంతరం గ్రాడ్యుయేట్లను ఉద్దేశించి మాట్లాడుతూ.. ఐఐటీ ఢిల్లీ నుంచి పట్టాలు అందుకుంటున్న విద్యార్థులను చూస్తుంటే గర్వంగా ఉందని అన్నారు.

దేశ అభివృద్ధిలో యువత, ముఖ్యంగా సాంకేతిక విద్యను అభ్యసించిన విద్యార్థులు కీలక పాత్ర పోషించాలని మోదీ ఆకాంక్షించారు. ఐఐటీ ఢిల్లీలో కొత్త ఆవిష్కరణలు రూపుదిద్దుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరింత మంది మహిళా గ్రాడ్యుయేట్లు ఐఐటీ నుంచి బయటకు రావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. సాంకేతికత, పరిశోధన, ఆవిష్కరణల రంగాల్లో విద్యార్థులు తమ ప్రతిభను మరింతగా వినియోగించుకుని దేశ ప్రగతికి దోహదపడాలని ప్రధాని సూచించారు. విద్యార్థులు చేతిలో కేవలం డిగ్రీ పట్టాలను మాత్రమే కాకుండా, దేశ పురోగతికి పాటుపడాలనే గొప్ప లక్ష్యాన్ని కూడా తమ వెంట తీసుకువెళ్లాలని ఆయన ఆకాంక్షించారు. ఈ ఏడాది జరిగిన ఈ వేడుకలో సుమారు 587 మంది పీహెచ్‌డీ పండితులతో కలిపి మొత్తం 3 వేల మందికి పైగా విద్యార్థులు తమ డిగ్రీలను స్వీకరించారు.

'పర్ఫెక్ట్ టెన్' గోల్డ్ మెడల్ సాధించిన ప్రతిభావంతుడు అమ-ర్‌ప్రీత్ సింగ్ మాట్లాడుతూ ప్రధాని ప్రసంగ శైలిపై తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. ప్రధాని తమతో ప్రసంగిస్తున్నప్పుడు ఒక అగ్రనేతను చూస్తున్న భావన కలగలేదని, తమ క్యాంపస్‌కు చెందిన ఒక అనుభవజ్ఞుడైన సీనియర్ విద్యార్థి తమతో మాట్లాడుతున్నట్లే అనిపించిందని, ఆ స్పీచ్ తమను ఎంతగానో ఆకట్టుకుందని కొనియాడారు. మరో గోల్డ్ మెడలిస్ట్ అక్షత్ సింఘాల్ మాట్లాడుతూ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఐఐటీ క్యాంపస్‌లోని 'నైట్ మెస్' విషయాలు, జియా సరాయ్ ప్రాంతంలో పోహా ఆస్వాదించడం వంటి విద్యార్థుల దైనందిన జీవితంలోని చిన్న చిన్న అంశాలు కూడా ప్రధానికి తెలిసి ఉండటం తమను ఆశ్చర్యపరిచాయని ఆయన తెలిపారు.

**హాస్టల్ అనుభవాలను గుర్తుచేసుకున్న ప్రధాని**

బయోమెడికల్ ఇంజనీరింగ్ విభాగంలో గోల్డ్ మెడల్ కైవసం చేసుకున్న రామిరెడ్డి వెంకట సాయి రెడ్డి కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేశారు. హాస్టళ్లలో రాత్రి పూట తెల్లవారుజామున 3 గంటల వరకు జరిగే కబుర్లు, సరదాల గురించి ప్రధాని ప్రస్తావించారని తెలిపారు. అత్యున్నత పదవిలో ఉన్న వ్యక్తి తమ క్యాంపస్ కాలపు మధుర క్షణాలను గుర్తుంచుకోవడం తమకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని సాయి రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు.

# ఈ క్రీడా విజేతలు రాబోయే తరాలకు గొప్ప స్ఫూర్తి.. క్రీడాకారులతో ప్రధాని నరేంద్ర మోదీ



కామన్వెల్త్ క్రీడల్లో పతకాలు సాధించిన క్రీడాకారులతో ప్రధాని నరేంద్ర మోదీ సమావేశమయ్యారు. గ్లాస్గోలో జరిగిన కామన్వెల్త్ గేమ్స్-2026 (జఔ+-2026) లో భారత బృందం అద్భుత ప్రదర్శన కనబరిచింది. మొత్తం 39 పతకాలు (39 వీవఝుశ్రీం) సాధించి నాలుగో స్థానంలో నిలిచింది. ఈ క్రమంలో భారత పతక విజేతలతో ప్రధాని నరేంద్ర మోదీ తన నివాసంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన వారిని అభినందించారు. మీ విజయాలు దేశానికి గర్వకారణమని, రాబోయే తరాలకు గొప్ప స్ఫూర్తినిస్తాయని ప్రధాని కొనియాడారు.





ఈ కామన్వెల్త్ గేమ్స్‌లో భారత్ మొత్తం 39 పతకాలతో నాలుగో స్థానంలో నిలువగా.. అందులో 13 స్వర్ణాలు, 17 రజతాలు, 9 కాంస్య పతకాలు ఉన్నాయి. రెజ్లింగ్, బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, హాకీ, షూటింగ్ వంటి కీలక క్రీడాంశాలు ఈసారి లేకపోయినా భారత అథ్లెట్లు ఈ స్థాయిలో రాణించడం విశేషం. ముఖ్యంగా పారా-అథ్లెట్ల ప్రదర్శనను ప్రధాని ప్రత్యేకంగా ప్రశంసించారు. 'మీరు కేవలం పతకాల సంఖ్యను పెంచలేదు, యావత్ తరాన్ని సిద్ధం చేశారు. పాఠశాలలకు వెళ్లి మనం చెప్పే మాటల కన్నా, మీ పతకాలు పిల్లల్లో ఎక్కువ స్ఫూర్తిని నింపుతాయి' అని అన్నారు.

GRUH PRAVESH
INDIA PROPERTY EXPO

FREE Entry & Parking

USA

Hyderabad | Bengaluru | Chennai
Mysore | Vishakapatnam | Vijayawada

Boston
Aug 29 & 30

Charlotte
Sep 5 & 6

Atlanta
Sep 12 & 13

Chicago
Sep 19 & 20

Apartments | Open Plots | Commercial Spaces
Villas | Farm Lands | Independent Houses



APARNA
Lead the future
ASBL
REALTY OF TOMORROW
BRIGADE
Building Positive Experiences
MY HOME GROUP
organo
life.on.a.slow.track.
RADHEY
CONSTRUCTIONS INDIA PVT. LTD.

my squarefeet
RIGHT TIME . RIGHT PLACE . RIGHT PRICE

+1 (925) 913-8049
www.mysftindia.com

Register Now

# మహా సిటీ

RNI APTEL/2010/34498

Voume:16 August : 2026 Issue:3

Chief Editor, Printer, Publisher
**Kalidevi Subba Rayudu**
mahacityeditor@gmail.com

Associate Editor
**Kalidevi Madhavi**

Manager Advertising
**K Pavan Kumar**
**M Venkat Rao**

Production
**Gokul Grapixs**
gokulgrapixs@gmail.com

**MAHA CITY**
D.No.22. Flat 101,
Madhuranagar, Ameerpet
Hyderabad-38

Printer
**Karshak Art Printers**
Vidya Nagar, Hyderabad-44




# FIFA World Cup 2026: ఫిఫా విజేతగా స్పెయిన్..

## 16 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత మళ్లీ విశ్వవిజేతగా స్పెయిన్

ఫుట్‌బాల్ అభిమానులను నెలరోజుల పాటు ఆదరించిన ఫిఫా ప్రపంచకప్ 2026 సమరం ముగిసింది. న్యూయార్క్, న్యూజెర్సీలోని మెట్‌లైఫ్ స్టేడియం వేదికగా జరిగిన తుదిపోరులో డిఫెండింగ్ ఛాంపియన్ అర్జెంటీనాను ఓడించి స్పెయిన్ జగజ్జేతగా నిలిచింది. ఏకంగా 16 సంవత్సరాల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత మళ్లీ విశ్వవిజేతగా నిలిచి స్పెయిన్ రికార్డు సృష్టించింది. మ్యాచ్ నిర్ణీత 90 నిమిషాల సమయం ముగిసేసరికి ఇరు జట్లు ఒక్క గోల్ కూడా నమోదు చేయలేకపోయాయి. ఇరు జట్ల రక్షణ శ్రేణి బలంగా నిలవడంతో పాయింట్ల ఖాతా తెరవలేదు. ఫైనల్ పోరులో స్పెయిన్, అర్జెంటీనా జట్లు విజయం కోసం సర్వశక్తులు ఒడ్డాయి. నిర్ణీత సమయంలో విజేత ఎవరో తేలకపోవడంతో నిర్వాహకులు 30 నిమిషాలదనపు సమయాన్ని కేటాయించారు. ఎట్టకేలకు ఎక్స్‌ట్రా టైమ్‌లోని 106వ నిమిషంలో స్పెయిన్ ఆటగాడు ఫెర్రాన్ టోర్రెస్ అద్భుతమైన గోల్‌తో బంతిని నెట్‌లోకి పంపి జట్టుకు చిరస్మరణీయమైన ఆధిక్యాన్ని అందించాడు. తర్వాత అర్జెంటీనా గోల్ చేయడానికి తీవ్రంగా యత్నించినప్పటికీ స్పెయిన్ ఆత్మరక్షణతో అడ్డుకుంది. దీంతో 1-0 తేడాతో అర్జెంటీనాపై విజయం సాధించి స్పెయిన్ ఛాంపియన్‌గా అవతరించింది. 16 ఏళ్ల తర్వాత మళ్లీ ఇప్పుడు రెండోసారి ప్రపంచకప్ ట్రోఫీని ముద్దాడి తన ఆధిపత్యాన్ని చాటుకుంది. మరోవైపు వరుసగా రెండోసారి కప్పు గెలవాలని భావించిన అర్జెంటీనా రన్నరప్‌తో సరిపెట్టుకోవలసి వచ్చింది.










# వైభవంగా సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాలు పాల్గొన్న ముఖ్యమంత్రి, మంత్రులు

తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాల జాతర అత్యంత అట్టహాసంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగింది.నగర నలుమూలల నుంచి వేలాది మంది భక్తులు ఆలయానికి పోటెత్తారు. మహిళలు పట్టువస్త్రాలు ధరించి, పసుపు, కుంకుమ, వేప ఆకులతో అలంకరించిన ఘటాలను (బోనాలు) శిరస్సుపై దాల్చి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల శిగాలు మరియు తొలికాడు తోటచార్ల భక్తిపారవశ్యంతో మహంకాళి ఆలయ అధికారులు భారీ భద్రతా ఏర్పాట్లతో పాటు అన్ని రకాల వసతులను కల్పించారు. ఆలయ పరిసరాలన్నీ భక్తుల పలారం బండ్లు, శోభాయాత్రలు, శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలతో కోలాహలంగా మారాయి. మంత్రి పొన్నం ప్రభాకర్ రాష్ట్ర ప్రభుత్వం తరపున బంగారు బోనం, పట్టు వస్త్రాలు సమర్పించారు. మంత్రులు కొండా సురేఖ, సీతక్క, హరియాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, సీపీ సజ్జనార్ దంపతులతో పాటు పలువురు ప్రముఖులు అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. మహంకాళి అమ్మవారిని దర్శించుకునేందుకు





పరిసరాలన్నీ మారుమోగిపోయాయి. ఈ పవిత్ర మహోత్సవంలో పలువురు రాజకీయ, సినీ ప్రమ-ఖులు పాల్గొని శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, పలువురు రాష్ట్ర మంత్రులు, బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తదితర నేతలు అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు.

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల్లో బోనాలు ప్రత్యేకమని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలపై అమ్మవారి కరుణా కటాక్షాలు ఉండాలని కోరుకున్నానని తెలిపారు. సమృద్ధిగా వర్షాలు పడాలని వేడుకున్నానని పేర్కొన్నారు. సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల జాతర వైభవంగా జరిగింది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు సీఎంకు మేళతాళాలతో ఘన స్వాగతం పలికారు.

సీఎం రేవంత్ రెడ్డితోపాటు, మంత్రులు కొండా సురేఖ, సీతక్క, టీపీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు. మంత్రి కొండాసురేఖ ప్రభుత్వం తరపున బోనం సమర్పించారు. ఆలయ పూజారులు సీఎం పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ క్రమంలో తలసాని శ్రీనివాస్ యాదవ్.. సీఎం రేవంత్ రెడ్డిని ఆప్యాయంగా పలుకరించిన దృశ్యాలు కనిపించాయి. మరోవైపు ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా



వచ్చిన అమెరికా కాన్సుల్ జనరల్ లారా విలియమ్స్‌కు మంత్రి పొన్నం ప్రభాకర్ ఘన స్వాగతం పలికారు. మరోవైపు భాగ్యనగరంలో లష్కర్ బోనాల సందడి నెలకొంది. ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి బోనాలు సమర్పించేందుకు భక్తులు పోటెత్తారు. భక్తులతో 200 ఏళ్ల చరిత్ర గల మహంకాళి ఆలయం, సికింద్రాబాద్ పరిసర ప్రాంతాలు కిటకిటలాడాయి.

పచ్చి మట్టి కుండపై నిలబడి మాతంగి స్వర్ణలత (శివసత్తి) అమ్మవారిని ఆవాహన చేసుకుని రాబోయే పరిణామాలపై భవిష్యవాణి వినిపించారు. అమ్మవారు క్రోధంతో ఉన్నారని, రాబోయే రోజుల్లో ప్రజలు మరియు అధికారులు తగిన జాగ్రత్తలు వహించాలని హెచ్చరించారు. ఈ ఏడాది విపరీతమైన కుంభవృష్టి వర్షాలు కురుస్తాయని, అగ్నిప్రమాదాలు సంభవించి ప్రాణనష్టం జరిగే అవకాశం ఉందని తెలిపారా. తాను సంతోషంగా రాలేదని, తీవ్ర ఆగ్రహం (క్రోధం)తో వచ్చానని చెప్పారు. తాను గతంలో చెప్పిన విగ్రహప్రతిష్ఠను ఇంకా పూర్తి చేయకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆలయంలో నిలిచిపోయిన విగ్రహప్రతిష్ఠ పనులను రాబోయే 6 నెలల వ్యవధిలో తప్పనిసరిగా పూర్తి చేయాలని, లేకపోతే తీవ్రమైన ప్రాణనష్టం మరియు విపత్తులు తప్పవని స్పష్టం చేశారు. నిత్యం పూజా కార్యక్రమాలు, శాంతి హోమాలు నిర్వహించి అమ్మవారిని చల్లపరచాలని పూజారులు, అధికారులకు సూచించారు. రంగం ముగిసిన అనంతరం అమ్మవారి ఘటాన్ని ఏనుగు అంబారీపై ఊరేగిస్తూ లష్కర్ బోనాల ఉత్సవాలు ముగిశాయి.

# ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా విశాఖపట్నం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవం






అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా జరిగింది. దీంతో ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల కోరిక ఎట్టకేలకు నెరవేరింది. ఈ కార్యక్రమంలో గవర్నర్ జస్టిస్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

**ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ :**




ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా విశాఖపట్నం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాని మాట్లాడుతూ ఏపీ అభివృద్ధిలో ఇవాళ ఒక కీలకమైన రోజు అని స్వర్ణఆంధ్రప్రదేశ్ సాధనకు ఇదొక శుభ దినం అని అన్నారు. అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయంను ప్రధాని మోదీ జాతికి అంకితం చేశారు. రూ 18 వేల కోట్ల విలువైన పనులుకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ప్రధాని మాట్లాడుతూ 2014 ముందు మన దేశంలో 74 విమానాశ్రయాలు వుండేవి మేము వచ్చాక 12 ఏళ్లలో 166 విమానాశ్రయాలు వచ్చాయి. సామాన్యులకు కూడా విమాన ప్రయాణం చేరువ చేశాము. ఉడాన్ ద్వారా దేశ విమానయాన రంగంలో పెను మార్పులు వచ్చాయి. దేశంలో బ్లూ ఎకనమి అభివృద్ధి చేస్తున్నాం. పాత పోర్టులు అభివృద్ధి చేస్తున్నాం కొత్త పోర్టులు నిర్మిస్తున్నాం.ఏపీ లో రూ లక్ష కోట్ల విలువైన రైల్వే పనులు జరుగుతున్నాయి, ఈ రాష్ట్ర ప్రజలు భవిష్యత్తు వైపు చూస్తారు, సాఫ్ వేర్, ఐటీ రంగంలో తెలుగు వారికి మంచి పేరుఉందని , దేశ విదేశాల్లో సత్తా చాటుతున్నారని , ప్రపంచం లోని ప్రముఖ కంపెనీల పెట్టుబడులు రాష్ట్రానికి వస్తున్నాయని తెలిపారు.

**ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ :**

భోగాపురం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ ఈ విమానాశ్రయం ఏర్పాటుతో ఉత్తరాంధ్ర కొత్త చరిత్రకు నాంది పలికిందని అన్నారు. ఉత్తరాంధ్ర శక్తికి నిదర్శనం ఈ ఎయిర్ పోర్ట్. భూములు ఇచ్చిన రైతులకు పాదాభివందనం చేస్తున్న అన్నారు. ఉత్తరాంధ్ర వాసి జీ ఎమ్మార్ ఈ ఎయిర్ పోర్ట్ ను నిర్మించారు. తొలి అడుగు వేసిన అశోక్ గజపతిరాజు, నిర్మాణం పూర్తి చేసే బాధ్యత తీసుకున్న రామ్మోహన్ నాయుడు ఇక్కడి వారే. భోగాపురం ఎయిర్ పోర్ట్ కు నాడు కొబ్బరి కాయ కొట్టింది మనమే నేడు గుమ్మడి కాయ కొట్టింది మనమే అన్నారు. ఈ విమానాశ్రయం తో ఈ ప్రాంత దశ దిశ మారతాయి. ఉత్తరాంధ్ర కు గూగుల్, స్టీల్ ప్లాంట్ కంపెనీ తో పాటు చాలా సంస్థలు వచ్చాయి. పోలవరం రైల్వే జోన్, విశాఖ ఉక్కును కాపాడిన వ్యక్తి మోదీ అన్నారు. ప్రధాని సహకారంతో ఉత్తరాంధ్రలో 189 ప్రాజెక్టులకు పెట్టుబడులు రానున్నాయి. రూ 2784 కోట్ల తో 8 ప్రధాన సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తాం. రాజధాని అమరావతికి నిధులు ఇచ్చి అండగా నిలబడ్డారు. 2028 నాటికి అమరావతి మొదటి దశ పనులు పూర్తి చేసి ప్రధాని చేతుల మీదుగా ప్రారంభిస్తాము. 12 ఏళ్లుగా దేశాన్ని సమర్థవంతంగా నడిపిస్తున్నారు. రోడ్లు, రైల్వేలు, విమానాశ్రయాలు నిర్మిస్తున్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం సుభిక్షంగా వుందని ఇలాంటి నాయకుడుని నా రాజకీయ జీవితంలో చూడలేదని ప్రతి విషయంలో నేషన్ ఫస్ట్ అనే ప్రధానిని తొలిసారిగా చూస్తున్న. భారత్ 2047 నాటికి ప్రపంచంలోనే నెంబర్ వన్ గా మారుతుంది అని చంద్రబాబు అన్నారు.

**డిప్యూటీ సియం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ :**

విశాఖపట్నం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవంలో పాల్గొన్న డిప్యూటీ సియం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ 140 కోట్ల మంది ప్రజల ఆకాంక్షను ప్రధాని మోదీ సాకారం చేశారని అన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధిలో భోగాపురం ఎయిర్ పోర్ట్ సరికొత్త అధ్యాయం, చంద్రబాబు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అగ్రగామి రాష్ట్రంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ప్రధాని ఈ దేశాన్ని వికసిత్ భారత్ దిశగా నడిపిస్తున్నారని అన్నారు. ఇటీవల ఢిల్లీలో జంతర్ మంతర్ లో ప్రధానిని విమర్శిస్తు ఉంటే చాల బాధపడ్డా ..వెనక్కి లాగుతున్న మోదీ ఎక్కడా భయపడలేదు .దేశానికి ఇలాంటి ప్రధాని రావడం మన అదృష్టం అని పవన్ కళ్యాణ్ అన్నారు.

**నారా లోకేష్ మాట్లాడుతూ:**

అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవ సభలో నారా లోకేష్ మాట్లాడుతూ ఎర్రబస్సు రాదన్న చోటకు ఎయిర్ బస్సు వచ్చింది,ఇదీ ఉత్తరాంధ్ర దెబ్బ... అర్థమైందా రాజా

మోదీజీ వికసిత్ భారత్... సీబీఎన్ విజన్ ప్రతిరూపం భోగాపురం ఎయిర్ పోర్ట్, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి గ్రోత్ ఇంజన్ ఉత్తరాంధ్ర అంటూ రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఉత్తేజభరితంగా ప్రసంగించారు. భోగాపురం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవ సభలో ప్రధాని నరేంద్ర మోదీజీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో కలసి మంత్రి లోకేష్ పాల్గొన్నారు. మంత్రి లోకేష్ మాట్లాడుతూ... స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహావీరుడు అల్లూరి సీతా రామరాజు గారు నడయాడిన గొప్ప నేల ఉత్తరాంధ్ర. ఈ రోజు నుంచి ఈ నేల చరిత్ర, పౌరుషం గురించి ప్రపంచం మొత్తం మాట్లాడుతుంది. ఈ రోజు కేవలం ఒక ఎయిర్ పోర్ట్ ప్రారంభం మాత్రమే కాదు. మన నమో వికసిత్ భారత్, మన సీబీఎన్ విజన్ కలిసిన రోజు. ఉత్తరాంధ్ర భవిష్యత్తు మారే రోజు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో దూసుకెళ్లే రోజు.

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవంలో 'ధింసా' నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది, 13 వేలమందికి పైగా విద్యార్థినులు మహిళలు 'ధింసా' నృత్యంతో ప్రధాని మోదీకి స్వగతం పలికారు. గిరిజనుల ఆహార్యం అలంకరణ తో ప్రదర్శించిన ఈ నృత్యం అత్యంత ప్రాచీన జానపద నృత్యంలలో ధింసా ఒకటి. ధింసా అంటే గిరిజన భాషలో అడుగుల చప్పుడు అని అర్థం.









# టాక్ ఆధ్వర్యంలో లండన్‌లో ఘనంగా బోనాల జాతర

లండన్‌లో తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ యునైటెడ్ కింగ్‌డమ్ (టాక్) ఆధ్వర్యంలో బోనాల జాతరను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు యూకే నలుమూలల నుంచి సుమారు 2500కి పైగా ప్రవాస తెలంగాణ ప్రజలు హాజరయ్యారు. టాక్ అధ్యక్షుడు రత్నాకర్ కడుదుల, ఉపాధ్యక్షురాలు శుష్మణరెడ్డి, ప్రధాన కార్యదర్శి సుప్రజ పులుసు ఆధ్వర్యంలో ఈ జాతర ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతలుగా ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ జెల్లా, కమ్యూనిటీ అఫైర్స్ ఛైర్‌పర్సన్ గణేశ్ కుప్పాల వ్యవహరించారు. దీనికి ముఖ్యఅతిథులుగా బ్రిటన్ ఎంపీ సీమా మల్హోత్రా, భారత హైకమిషన్ ప్రతినిధి వివేక్‌కుమార్, మాజీ ఎంపీ వీరేంద్ర శర్మ, హౌంస్లో నగర మేయర్ రంజిత్ గిల్ తదితరులు హాజరయ్యారు. తొలుత సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించారు. అనంతరం లండన్ వీధుల్లో నిర్వహించిన తొట్టెల ఊరేగింపు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కుటుంబ సమేతంగా అందరూ కలిసి వేడుకలు నిర్వహించుకోవడం రాబోయే తరాలకు ఎంతో స్ఫూర్తినిస్తుందని.. బ్రిటన్ అన్నివర్గాల ప్రజలు, సంస్కృతులను ఆదరించే గొప్పదేశమని ముఖ్యఅతిథులు పేర్కొన్నారు. టాక్ కన్వీనర్లు అశోక్‌గౌడ్ దూసరి, నవీన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ప్రవాస తెలంగాణ సంఘాలు ఏర్పడి రాష్ట్ర సంసృతి విశ్వవ్యాప్తం అయ్యేలా కృషి చేస్తున్నాయన్నారు. దీనికి కారణం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడటమేనని చెప్పారు. రాష్ట్ర ఏర్పాటుకు నాయకత్వం వహించిన మొదటి సీఎం కేసీఆర్‌ను అన్ని సందర్భాల్లో గుర్తుచేసుకోవాలన్నారు. టాక్ సంస్థ చేస్తున్న కార్యక్రమాలు గొప్పగా ఉన్నాయని కార్యవర్గాన్ని కొనియాడారు. ఈ పండగను తెలంగాణలో మరింత వైభవంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. టాక్ అధ్యక్షుడు రత్నాకర్ మాట్లాడుతూ ప్రవాస తెలంగాణ ప్రజలకు బోనాల శుభాకాంక్షలు తెలిపారు. తమ సంస్థ ప్రపంచవ్యాప్తంగా ఉన్న రాష్ట్ర ప్రజల కోసం చేస్తున్న కార్యక్రమాలను వివరిస్తూ వాటిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. టాక్ సంస్థకు సూచనలు, సలహాలు ఇస్తూ ముందుకు నడిపిస్తున్న తెలంగాణ రాష్ట్ర ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్, టాక్ వ్యవస్థాపకుడు అనిల్ కూర్మాచలానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు, ఇతర సంస్థల ప్రతినిధులు, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న వారిని టాక్ ఎగ్జిక్యూటివ్ టీమ్ జ్ఞాపికలతో సత్కరించింది.












# దుబాయ్ గల్ఫ్ తెలంగాణ ఫోరం (GTF) ఆధ్వర్యంలో ఘనంగా బోనాలు 2026

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల మహోత్సవాన్ని 2026 సంవత్సరంలో దుబాయ్‌లోని ఆసియన్ ఫార్మ్ వేదికగా GTF ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ మహోత్సవం విజయవంతం కావడానికి సహకరించిన అహర్నిశలు శ్రమించిన మా GTF కార్యవర్గ సభ్యులు, తమ సేవలతో కార్యక్రమాన్ని మరింత వైభవంగా





తీర్చిదిద్దిన దప్పు కళాకారులు, పోతురాజు, బోనం సమర్పించిన మహిళలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అలాగే, కార్యక్రమానికి విచ్చేసి తమ విలువైన సమయాన్ని కేటాయించి, తమ భాగస్వామ్యంతో ఈ వేడుకను మరింత ఘనంగా చేసిన ప్రతి ఒక్క తెలంగాణ బిడ్డకు, కుటుంబ సభ్యులకు మరియు అతిథులకు ప్రత్యేక కృతజ్ఞతలు. అమ్మవారి ఆశీస్సులు మీ అందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, అందరికీ ఆయురారోగ్యాలు, సుఖశాంతులు, ఐశ్వర్యం ప్రసాదించాలని మనసారా ప్రార్థిస్తున్నాం అన్నారు.

TELANGANA CULTURAL SOCIETY (SINGAPORE)

# TCSS (సింగపూర్)ఆధ్వర్యంలో ఘనంగా బోనాల జాతర 2026



'తెలంగాణ కల్చరల్ సొసైటీ (సింగపూర్)' ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల పండుగ వేడుకలు ఆదివారం (9 ఆగస్టు 2026) సాయంత్రం అత్యంత వైభవంగా కోలాహలంగ జరిగాయి. ఈ బోనాల వేడుకలను స్థానిక 'సుంగే కేడుట్' లోని శ్రీ అరసకేసరి శివాలయంలో ఘనంగా జరుపుకున్నారు.

ఈ బోనాల ఊరేగింపులో పోతురాజులు, పులి వేషాలు, తొట్టెలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ వేడుకల్లో సింగపూర్‌లో ఉన్న తెలంగాణ ప్రాంతానికి చెందిన వారే కాకుండా.. తెలుగు వారందరితో తో కలిపి సుమారు 850 నుండి 900 మంది వరకు భక్తులు పాల్గొన్నారు. బోనాల ఊరేగింపులో అమ్మ వారి భక్తి మరియు బోనాలకు సంబందించిన ప్రత్యేక పాటలకు చిన్నా, పెద్ద తేడా లేకుండా అందరూ కలిసి ఆడిపాడారు. తెలంగాణ మహిళలు భక్తి శ్రద్ధలతో దుర్గాదేవికి బోనాలు సమర్పించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ప్రజలందరికి మహంకాళి తల్లి ఆశీస్సులు ఉండాలని టీసీఎస్ఎస్ సభ్యులు ప్రత్యేక పూజలు చేశారు. బోనాల జాతరలో పోతురాజు మరియు పులివేషాలతో జాతరకు కళ తెచ్చిన నేరెళ్ల శ్రీనాథ్, గౌడ సాయి కుమార్, అయిట్ల లక్ష్మణ్, లక్ష్మిపతి మరియు అరవింద్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పారు.



ఈ ఏడాది బోనం సమర్పించిన ఫ్యామిలీస్ లో శశిధర్ రెడ్డి, రమేష్ గడప, అలేఖ్య దార, అలేఖ్య తడిసిన, దీపా రెడ్డి మండల, బోయిని స్వరూప, శ్వేత కుంభం, బర్ల అరుణ్‌కుమార్, బైలపూడి గౌరీ వరలక్ష్మి, మోతె శ్రీనివాస రెడ్డి, బొందుగుల ఉమారాణి మరియు అన్ను సుజాత ఉన్నారు. బోనం సమర్పించిన భక్తులకు తెలంగాణ కల్చరల్ సొసైటీ (సింగపూర్) వారు రిటర్న్ గిఫ్ట్ ను అందచేశారు. అమ్మవారికి బోనం సమర్పించిన భక్తులు ఇంట్లో వండి తెచ్చిన అన్న తీర్థ ప్రసాదాన్ని పంచి సంతోషాన్ని వెలి బుచ్చారు. వీరితో పాటు గడప రమేశ్ మరియు బసిక ప్రశాంత్ కుమార్ అమ్మవారి కోసం తొట్టెలను స్వయంగా పేర్చి తీసుకుకొచ్చారు.

బోనాలు పండుగ లో పాల్గొన్న భక్తులందరూ కమిటీ ఏర్పాటు చేసిన అన్న ప్రసాద (పులిహోర , పెరుగు అన్నం మరియు కేసరి) వితరణలో పెద్ద ఎత్తులో సంతోషంగా పాల్గొని అందరూ అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

సింగపూర్ బోనాలు - 2026 పండుగలో పాల్గొని, సహకారం అందిస్తున్న ప్రతీ ఒక్కరికి సొసైటీ అధ్యక్షులు నల్ల భాస్కర్ గుప్త, ప్రధాన కార్యదర్శి బొందుగుల రాము, కోశాధికారి శెశిధర్ రెడ్డి ఎర్రమరెడ్డి, ఉపాధ్యక్షులు బసిక ప్రశాంత్ రెడ్డి, జూలూరి సంతోష్ కుమార్, మిర్యాల సునీత రెడ్డి, సంతోష్ వర్మ మాదారపు మరియు విక్రమ్ చిట్ల సంస్థాగత కార్యదర్శి కాసర్ల శ్రీనివాస రావు, ప్రాంతీయ కార్యదర్శులు నంగునూరి వెంకట రమణ, నడికట్ల భాస్కర్, మహేష్ చెట్టిపెల్లి, కల్వ లక్ష్మణ్ రాజు మరియు శివ ప్రసాద్ ఆవుల మరియు కార్యవర్గ సభ్యులు బొడ్ల రోజా రమణి, రవి కృష్ణ విజ్జాపూర్, పెరుకు శివ రామ్ ప్రసాద్, విజయ మోహన్ వెంగళ, సతీష్ పెసరు, చల్లా క్రిష్ణ, మణికంఠ రెడ్డి, భాస్కర్ రావు పులిగిళ్ల, ప్రవీణ్ మామిడాల, తోట రాజేంద్ర ప్రసాద్ , యసరావేణి విజయ కుమార్, మల్లారెడ్డి కల్లెం మరియు సుకేందర్ నీలం మొదలగు వారు మాట్లాడుతూ సొసైటీకి సహాయ సహకారాలు అందిస్తున్న సింగపూర్ లో ఉన్న తెలంగాణ వాసులకు, అందరూ తెలుగు వారికి మరియు స్పాన్సర్స్ కు పేరు పేరున ధన్యవాదాలు తెలియజేశారు. అందరి పై ఉజ్జయిని మహంకాళీ ఆశీస్సులు ఉండాలని సొసైటి సభ్యులు ఆకాంక్షించారు.




# సింగపూర్ : తెలంగాణ కల్చరల్ సొసైటీ (TCSS) అధ్యక్షుడిగా ఏకగ్రీవంగ ఎన్నికయిన నల్ల భాస్కర్ గుప్త

తెలంగాణ కల్చరల్ సొసైటీ (సింగపూర్) /TCSS యొక్క పదమూడో వార్షిక సర్వసభ్య సమావేశం ఆగస్టు 2వ తేదీన స్థానిక కుర్తాళం బోర్డర్, లిటిల్ ఇండియాలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం లో సుమారు 65-70 మంది సభ్యులు పాల్గొనడం జరిగింది. సమావేశంలో ముందుగా పన్నెండో సర్వసభ్య సమావేశపు వివరాలతో పాటు 2025-2026 ఆర్థిక సంవత్సరపు రాబడి మరియు ఖర్చుల పట్టికను సభ్యులకు వివరించి ఆమోదం పొందడం జరిగింది. ఈ సమావేశం సందర్భంగా సభ్యులు సమ్మయ్య మోలుగూరి మరియు ఇతర సభ్యులు అడిగిన వివిధ ప్రశ్నలకు సొసైటీ పూర్వ అధ్యక్షులు గడప రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి రాము బొందుగుల మరియు కోశాధికారి నంగునూరి వెంకట రమణ సమాధానాలు ఇవ్వడం జరిగింది. ఈ సమావేశానికి మోడరేటర్‌గా ప్రధాన కార్యదర్శి రాము బొందుగుల వ్యవహరించారు.

2025-2026 ఆర్థిక సంవత్సరానికి ఆడిటర్లుగా సేవలందించిన కిరణ్ కుమార్ ఎర్రబోయిన మరియు నీలం సుఖేందర్ గార్లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

తెలంగాణ కల్చరల్ సొసైటీ (సింగపూర్) ప్రస్తుత పదవీకాల అధ్యక్షుడిగా నామినేషన్ వేసిన నల్ల భాస్కర్ గుప్త మరియు ఆయన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ప్రతిపాదించడంతో పాటు నామినేషన్ గడువులోగా ఒకే టీమ్ నుండి నామినేషన్ రావడంతో ఎన్నిక ఏకగ్రీవం అయినట్టు ఎన్నికల అధికారులు తెల్లదేవరపల్లి కిషన్ రావు మరియు మల్లారెడ్డి కల్లెం గార్లు ప్రకటించారు. నూతన కార్యవర్గం సహకారంతో సొసైటీని మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని అధ్యక్షుడు నల్ల భాస్కర్ తెలిపారు. అలాగే సొసైటీ వెన్నంటే ఉంటూ ఎప్పుడూ సహాయ సహకారాలు అందిస్తున్న కార్య మరియు కార్యనిర్వాహక వర్గ సభ్యులందరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశంలో సభ్యులు ఇచ్చిన సలహాలన్నింటిని స్వీకరించి అమలు చేయుటకు శాయశక్తుల ప్రయత్నిస్తామని కార్యవర్గ సభ్యులు తెలిపారు.

ఈ సారి ఎన్నికల అధికారులుగా వ్యవహరించిన తెల్లదేవరపల్లి కిషన్ రావు మరియు మల్లారెడ్డి కల్లెంకి సొసైటీ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. దీనితో పాటు 2026-2027 ఆర్థిక సంవత్సరానికి ఆడిటర్లుగా సురేష్ మాటేటి మరియు శ్రీధర్ బండారు గార్లను ప్రకటించి ఎన్నుకోవడం జరిగింది.

# ఉత్తర టెక్సాస్ తెలుగు సంఘం(టాంటెక్స్) "నెలనెల తెలుగువెన్నెల" ,తెలుగు సాహిత్య వేదిక 228 వ సాహిత్య సదస్సు 2026

మన భాష, సాహిత్యం, సంస్కృతి పరిరక్షణ ప్రధాన ధ్యేయంగా మొదలు పెట్టిన డల్లాస్ ఫోర్ట్ వర్త్, ఉత్తర టెక్సాస్ తెలుగు సంఘం , టాంటెక్స్ "నెలనెల తెలుగువెన్నెల" ,తెలుగు సాహిత్య వేదిక 228 వ సాహిత్య సదస్సు 2026 జులై నెల 26 వ తేదీ న ఆదివారం నాడు "లూయిస్ విల్" టెక్సాస్ నగరము నందు గల సమావేశ మందిరము వేదికగా ' న భూతో నభవిష్యత్ 'అన్నట్లుగా నిర్వహించబడింది ."తెలుగు సాహిత్య విమర్శ నాడు -నేడు " అంశం పై ముఖ్య అతిథి శ్రీ రాచ పాలెం చంద్ర శేఖర రెడ్డి ప్రసంగం మరో ముఖ్య అతిథి డాక్టర్ ముప్పవరపు సింహాచల శాస్త్రి "హరికథా పితామహా 'అజ్జాడ ఆది భట్ల నారాయణ దాసు "అంశంపై చేసిన ప్రసంగాలు సాహితీ ప్రియులను విశేషంగా అలరించాయి. తొలుత "గజాననమ్ భూత గణాధి సేవితం .." అంటూ ప్రార్ధన గీతాన్ని డాక్టర్ ముప్పవరపు సింహాచల శాస్త్రి రాగయుక్తంగా ను వీనుల విందుగాను ఆలపించడంతో సదస్సు ను ప్రారంభించడం జరిగింది.కేంద్ర సాహిత్య అకాడెమీ అవార్డు గ్రహీత రాచ పాలెం చంద్ర శేఖర రెడ్డి తన ఉపన్యాసాన్ని ప్రారంబిస్తూ సమాజము, సాహిత్యము సాహిత్య విమర్శ ఈ మూడింటి మధ్య విడదీయరాని బంధమున్నదని పేర్కొన్నారు .కథలలో నాటకీయత కన్నా సజీవ చిత్రణ గొప్పగా కనబడాలన్నది తన అభిప్రాయమన్నారు. మరో ముఖ్య అతిథి డాక్టర్ ముప్పవరపు వేంకట సింహాచల శాస్త్రి మాట్లాడుతూ హరికథా గానంతో విజయనగర ఖ్యాతిని యావత్ ప్రపంచానికి తెలియజేసిన కీర్తిశేషులు ఆదిభట్ల నారాయణ దాసు చిరస్మరణీయులని పేర్కొన్నారు . అజ్జడ ఆదిభట్ల నారాయణ దాసు



రక్తాక్షి నామ సంవత్సరము 1864 ఆగష్టు 31న అజ్జాడయను గ్రామమందున (ప్రస్తుతం విజయనగరం జిల్లా) ఆదిభట్టకులమందు భరద్వాజస గోత్రమున వేంకటచయన, లక్ష్మీనరసమాంబలకు జనియించిన పుణ్యమూర్తి అనీ కవిత్వం, సంగీతం, నాట్యం అనే మూడు రంగాలలోనూ తనకున్న ప్రతిభను జోడించి తయారుచేసుకున్న "హరికథ" కళను నారాయణదాసు అత్యున్నత శిఖరాలకు తీసుకొనిపోయారనీ తెలియ చేశారు.ఋగ్వేదాన్ని స్వరసహితంగా అచ్చ తెనుగులోనికి అనువదించి వేదంలోని విజ్ఞానాన్నీ, మంత్రమహిమని తెలుగువారికి తెలిపిన నారాయణదాసు ఆంగ్ల షేక్స్పియర్ నాటక రంగములోని ఘట్టములను హృద్యముగా మనభాషలోకి అనువదించారని తెలిపారు.

డాక్టర్ ప్రసాద్ తోటకూర,డాక్టర్ నరసింహ రెడ్డి ఊరిమిండి,శ్రీ సుబ్రహ్మణ్యం జొన్నలగడ్డ,డాక్టర్ ఇస్మాయిల్ పెనుకొండ ,అనంత్ మల్లవరపు సతీష్ బండారు,చిన్న సత్యం వీర్నాపు వంటి సంస్థ పూర్వ అధ్యక్షులతో పాటు,,డాక్టర్ శ్రీనివాసరెడ్డి,చంద్రహాస్ మద్దుకూరి, రాజా రెడ్డి, శ్రీనివాస్ రాజు , లెనిన్ బండ, లెనిన్ వేముల, కిరణ్మయి గుంట,డాక్టర్ బల్లూరి ఉమాదేవి ,శ్రీమతి విజయ లక్ష్మి కందిబండ ,గోవర్ధనరావునిడిగంటి,గుత్తా హరి.ఎస్ నాయుడు .రమణి,లలిత ,పవన్,కె ఏ మూర్తి , కె వీ ఫణి రాజ కుమార్ ,ప్రకాష్ తిమ్మనాపురం వంటి అనేక మంది సాహితీ ప్రియులు పాల్గొని వీక్షించడంతో సదస్సు విజయవంతమైంది.



# జపాన్ ఓపెన్ టైటిల్ గెలిచిన తొలి భారత మహిళా షట్లర్‌గా పీవీ సింధు సరికొత్త చరిత్ర

భారత స్టార్ షట్లర్ తెలుగు తేజం, పీవీ సింధు ప్రపంచ బ్యాడ్మింటన్ వేదికపై మరోసారి తన సత్తా చాటింది. ప్రతిష్ఠాత్మక జపాన్ ఓపెన్ సూపర్-750 టోర్నమెంట్‌లో మహిళల సింగిల్స్ టైటిల్‌ను కైవసం చేసుకుంది. ఫైనల్లో ఆతిథ్య జపాన్‌కు చెందిన ప్రపంచ ఛాంపియన్ అకానే యమగుచిపై సింధు వరుస సెట్లలో 21-17, 21-17 తేడాతో విజయం సాధించింది. జపాన్ ఓపెన్ టైటిల్ గెలిచిన తొలి భారత మహిళా షట్లర్‌గా పీవీ సింధు సరికొత్త చరిత్ర సృష్టించింది.తొలి పాయింట్ నుంచే దూకుడుగా ఆడిన ఆమె.. చిరకాల ప్రత్యర్థి యమగుచికి పెద్దగా అవకాశాలు ఇవ్వకుండా 21-17, 21-17 తేడాతో వరుస సెట్ల లో విజయం సాధించింది. మొత్తం 50 నిమిషాల పాటు సాగిన ఈ మ్యాచ్‌లో ప్రతి గేమ్ చివరి వరకు ఉత్కంఠభరితంగా జరిగినప్పటికీ.. కీలక సమయంలో సింధు తన అనుభవాన్ని ప్రదర్శించి మ్యాచ్‌ను తన ఖాతాలో వేసుకుంది. ఈ విజయంతో పీవీ సింధు కెరీర్‌లో మరో అరుదైన మైలురాయిని చేరుకుంది. జపాన్ ఓపెన్ టైటిల్‌ను గెలిచిన తొలి భారతీయ షట్లర్‌గా చరిత్రలో నిలిచింది.

# వర్జీనియాలో తానా పాఠశాల ఆధ్వర్యంలో అంతర్జాతీయ స్నేహితులు దినోత్సవం




అమెరికాలోని వర్జీనియాలో తానా పాఠశాల ఆధ్వర్యంలో అంతర్జాతీయ స్నేహితులు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రవాస భారతీయులు తల్లిదండ్రులు పరస్పరం శు భాకాంక్షలు తెలియజేసుకున్నారు.ఈ కార్యక్రమానికి ఏపీ గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గొనుగుంట్ల కోటేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరు కాగా తానా పాఠశాల చైర్మన్ భాను ప్రకాష్ మాగులురీ సమన్వయం చేశారు.ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ స్నేహ బంధం గొప్పదని, 60 ఏళ్ల వయసులో నలుగురు స్నేహితులు మనకు నిజమైన ఆస్తి అని అన్నారు, ఈ తరానికి తెలుగు భాష నేర్పించడంలో తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. తరాల అనుసంధానం మాతృభాషతోనే సాధ్యమని అన్నారు.

భాను ప్రకాష్ మాగులురి మాట్లాడుతూ మాతృభాష మాతృభూమి మనకు రెండు కళ్లు అన్నారు, ఉద్యోగ వృత్తి వ్యాపార రీత్యా తెలుగు వారు ప్రపంచంలో ఏ దేశంలో ఉన్న అందరి ఉమ్మడి ఐక్య వేదిక తెలుగు భాషే అన్నారు. ఈ తరం చిన్నారులకు తెలుగు భాష నేర్పించడం ఇంటింటి బాధ్యత అన్నారు. తరాల అంతరాన్ని భాషతో పూరిదామని చెప్పారు. ఈ సందర్భంగా అందరికీ స్నేహితుల దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు, పలువురు పెద్దలు మాట్లాడుతూ తమ జీవితాలలోని స్నేహితుల గురించి గుర్తు చేసుకున్నారు. అనంతరం కేక్ కట్ చేసి పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.





# అట్లాంటాలో తానా పెద్దల సన్మాన వేడుక

అట్లాంటా నగరంలో ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) సరికొత్త సంప్రదాయానికి శ్రీకారం చుట్టింది. కుటుంబ మూలాలను, మన సంస్కృతిని కాపాడుకోవాలనే ఉద్దేశంతో, తాతయ్యలు, నానమ్మలు/అమ్మమ్మలను గౌరవిస్తూ ప్రత్యేకంగా ఒక సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఉత్తర అమెరికాలో ఒక స్వచ్ఛంద సంస్థ పెద్దల కొరకు ఇలాంటి కార్యక్రమాన్ని చేపట్టడం బహుశా ఇదే తొలిసారి.

తానా ఈ వేడుకను 'తరాలను అనుసంధానించడం' అనే థీమ్‌తో నిర్వహించింది. ఈ వేడుకలో పెద్దల కోసం రకరకాల వినోద కార్యక్రమాలు, సంప్రదాయ ఆటలు నిర్వహించారు. ఎండ వేడికి ఉపశమనం కలిగించేలా అతిథులకు చల్లని మజ్జిగ, పుచ్చకాయ ముక్కలు అందించారు. అనంతరం అందరూ కలిసి పండుగలా సహపంక్తి భోజనాలు చేశారు. ఈ సందర్భంగా 'తానా పాఠశాల' విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. విదేశాల్లో ఉంటున్న పిల్లలు తమ మాతృభాషను, సంప్రదాయాలను మర్చిపోకుండా ఉండటంలో ఈ ప్రోగ్రామ్ ఎంతగానో ఉపయోగపడుతోందని అక్కడకు వచ్చిన తల్లిదండ్రులు, పెద్దలు తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

తానా అధ్యక్షుడు డాక్టర్ నరేన్ కొడాలి, శ్రీనివాస్ లావు (ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్), అంజయ్య చౌదరి లావు (మాజీ అధ్యక్షుడు) ఈ వేడుకను నిర్వహించిన వారిని అభినందించారు. పులానీ జాస్తి, మాలతీ నాగభైరవ, వినయ్ మద్దినేని, శ్రీనివాస్ ఉప్పు, కోటి కందిమల్లు, చైతన్య కోరపాటి, మహేష్ కొప్పు, శ్రీను రామానందం, మురళి బొద్దు, రాజేష్ జంపాల, అనిల్ యలమంచాలి, శిరీష కాట్రగడ్డ, హరి అడ్డంకి, శరత్ పుట్టి, సంజీవ్ ఎక్కలూరి, ముఖర్జీ వేములపల్లి, విజయ మద్దిపట్ల, శ్రీధర్ వీ, సుజాత దేవరపల్లి, స్వప్నా యార్లగడ్డ, సుశ్మా కొరపాటి, పాఠశాల అట్లాంటా కో ఆర్డినేటర్ వాణి రెడ్డి తదితరులు ఈ కార్యక్రమ విజయవంతానికి కృషి చేశారు.

కార్యక్రమం తానా నాయకురాలు సోహిని అయినాల స్వాగతోపన్యాసంతో మొదలైంది. పూలాని జాస్తి, మాలతి నాగభైరవ పెద్దలందరినీ సాదరంగా ఆహ్వానించారు. మధుకర్ యార్లగడ్డ ఈ వేడుకను విజయవంతం చేసిన వాలంటీర్లందరికీ కృతజ్ఞతలు తెలిపారు. శేఖర్ కొల్లు ఈ ఈవెంట్ పర్యవేక్షణ బాధ్యతలు చూసుకున్నారు. నిర్వాహకుడు సునీల్ దేవరపల్లి మాట్లాడుతూ, "పెద్దల మీద ప్రేమను చాటడానికి, కుటుంబ బంధాలను బలపర్చడానికి ఈ కార్యక్రమం నిర్వహించాం. వారితో గడిపే కొద్దిపాటి సమయం, పంచుకునే కథలు మన విలువలను కాపాడుతాయి" అని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆర్థికంగా అండగా నిలిచిన బిర్యానీ పాట్, మన విందు, ఎపిక్ ఈవెంట్స్, మారుతి ఫుడ్స్, మిస్టిక్ ఫ్లేవర్స్, సాయిబాబు మద్దినేని, ఓమ్స్ క్లీనర్స్, ఇండిఫ్రెష్ సంస్థలకు నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు. అలాగే పెద్ద సంఖ్యలో పాల్గొని సహాయం చేసిన యువ వాలంటీర్లను ప్రత్యేకంగా అభినందించారు. ముఖ్యంగా ఈ వేడుకలో పాల్గొని, పెద్దల సన్మాన కార్యక్రమానికి తమ మద్దతు తెలియజేసిన 'మైత్రి కమ్యూనిటీ'కి చెందిన విజు చిలువేరు మరియు వారి బృందానికి తానా తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

చివరగా, శ్రీనివాస్ లావు మాట్లాడుతూ, పెద్దలను కేవలం ఒక రోజు మాత్రమే కాదు, ప్రతిరోజూ ప్రేమతో, గౌరవంతో చూసుకోవాలని కోరారు. తానా పాఠశాల లేదా తదుపరి కార్యక్రమాల గురించి వివరాలకు తానా అట్లాంటా టీమ్‌ను సంప్రదించవచ్చని సూచించారు.


# ఛార్లెట్ లో తానా రక్తదాన శిబిరం





ఛార్లెట్ లో ఉన్న ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) నాయకులు తమ సేవా కార్యక్రమాల్లో భాగంగా మరొకరికి ప్రాణదానం ఇచ్చే కార్యక్రమాన్ని చేశారు. అమెరికన్ రెడ్ క్రాస్, 'సాయి అనుగ్రహ' సంస్థలతో కలిసి తానా నాయకులు సంయుక్తంగా నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతమైంది. ఎండలు తీవ్రంగా ఉన్నప్పటికీ, దాతలు ఉత్సాహంగా తరలివచ్చి రక్తదానం చేశారు. నిర్దేశించుకున్న 20 యూనిట్ల లక్ష్యాన్ని మించి, మొత్తం 21 మంది దాతల ద్వారా 21 యూనిట్ల రక్తాన్ని (19 హోల్ బ్లడ్, 2 పవర్ రెడ్) సేకరించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ రక్తం దాదాపు 63 మంది ప్రాణాలను కాపాడేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి తానా ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ లావు, తానా బోర్డ్ డైరెక్టర్ మల్లి వేమన, పూర్వ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస గోగినేని, సోషల్ వెల్ఫేర్ కోఆర్డినేటర్ సునీల్ దేవరపల్లి, ఛార్లెట్ లోని తానా నాయకులు రవి(నాని) వడ్లమూడి, నాగ పంచుమర్తి , ఠాగూర్ మల్లినేని, కిరణ్ కొత్తపల్లి, మాధురి ఏలూరితో పాటు ఇతర స్థానిక నాయకులు హాజరై దాతలను, నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా అమెరికన్ రెడ్ క్రాస్, సాయి అనుగ్రహ సంస్థల భాగస్వామ్యానికి, ముఖ్యంగా ఎం.ఆర్.కె. కిషోర్ గారి సహకారానికి తానా బృందం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపింది. తీవ్రమైన ఎండను సైతం లెక్కచేయకుండా దాతలకు స్వాగతం పలుకుతూ, రిజిస్ట్రేషన్లు సమన్వయం చేస్తూ నిరంతరం శ్రమించిన వాలంటీర్ల సేవలను నాయకులు కొనియాడారు. రక్తాన్ని దానం చేసి ప్రాణదాతలుగా నిలిచిన ప్రతి ఒక్కరికీ, కార్యక్రమ విజయానికి కృషి చేసిన అందరికీ తానా నాయకులు ధన్యవాదాలు తెలిపారు.











# అమెరికాలో ఘనంగా సిలికానాంధ్ర 25 ఏండ్ల రజతోత్సవ సంబరాలు.. మూడు గిన్నిస్ రికార్డులు






సిలికానాంధ్ర 25 ఏండ్ల రజతోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. అమెరికాలో తెలుగు సాహిత్యం, సంస్కృతి, సంప్రదాయాలు, కళలను భావితరాలకు చేరవేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్న సిలికానాంధ్ర సంస్థ మ–రోసారి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందింది. సిలికానాంధ్ర తన పాతికేళ్ల ప్రస్తానాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలిరోజు కార్యక్రమంలో భాగంగా డ్రైరన్ తో పాటు తెలుగు దనం ఉట్టిపడేలా గురు వందనం నిర్వహించినట్లు సిలికానాంధ్ర అధ్యక్షురాలు సత్య ప్రియ తణుగుల తెలిపారు. రజతోత్సవ సంబరాలను స్పాన్సర్లను సన్మానించేందుకు వారి పట్ల అభిమానం చాటు కొనేందుకు గురు వందనం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బ్యాంకెట్ డిన్నర్ లా కాకుండా తెలుగింటి రుచులతో విందు భోజనం ఏర్పాటు చేశామని తెలిపారు. సిలికానాంధ్ర సైనికుల్లో చాలామంది ఐటీ కంపెనీల సిఈఓ లు , డాక్టర్ లు, ఇంజనీర్లు ఉన్నట్లు ఆమె తెలిపారు. సిలికానాంధ్ర పాతికేల్ల ప్రస్థానంలో ఆనంద్ కూచిబొట్ల పాత్ర వెలకట్టలేనిదని వ్యవస్థాపక అధ్యక్షుడుగా ఆయన సిలికానాంధ్ర ఎదుగుదలకు ఎనలేని కృషి చేశారని తెలిపారు. ఆయన పర్యవేక్షణలో వైభవంగా

జరిగే ఈ వేడుకలకు ఇండియా నుండి పలువురు సినీ రాజకీయ ప్రముఖులు వచ్చారని తెలిపారు. డాక్టర్ హనుమ రెడ్డి లక్కిరెడ్డి , ప్రముఖ కవి సినీ గేయ రచయిత జొన్న విత్తుల రామలింగేశ్వరరావు , స్థానిక వైద్యులతో పాటు, పలువురు ఎన్నారై లు విచ్చేశారని తెలిపారు. ఈ వేడుకల కోసం ఆంధ్ర నుండి గోలి సోడాలను భీమవరం రుచులు రెస్టారెంట్ తెప్పించి వచ్చిన వారికి రుచి చూపించారు.



విదేశాల్లో తెలుగు సాహిత్యం, సంస్కృతి, సంప్రదాయాలు, కళలను భావితరాలకు చేరవేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్న సిలికానాంధ్ర సంస్థ 25 ఏండ్ల రజతోత్సవ సంబరాలు ఘనంగా ముగిశాయి. సిలికానాంధ్ర రజతోత్సవ వేడుకల్లో మూడు గిన్నిస్ వరల్డ్ రికార్డులు సొంతం చేసుకుంది. అమెరికాలోని కాలిఫోర్నియా రాష్ట్రంలోని ఓక్ల్యాండ్ ఎరీనాలో నిర్వహించిన రజతోత్సవాల సందర్భంగా నిర్వహించిన 'సంగీతామృతవర్షిణి', 'శతక శంఖారావం', 'లయామృతవర్షిణి' కార్యక్రమాలు గిన్నిస్ బుక్‌లో చోటు దక్కించుకున్నాయి.' సంగీతామృతవర్షిణి' కార్యక్రమంలో భాగంగా అన్నమయ్య, త్యాగయ్య, రామదాసు, ముత్తుస్వామి దీక్షితార్ రచించిన కీర్తనలను 1,014 మంది గాయకులు ఆలపించారు.ప్రముఖ కర్ణాటక సంగీత విద్వాంసురాలు సుధా రఘునాథన్ ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. 'లయామృతవర్షిణి' కార్యక్రమంలో తిరుచ్చి శంకరన్, డాక్టర్ పత్రి సతీష్ సమన్వయంతో 286 మంది మృదంగ విద్వాంసులు అద్భుతమైన లయ విన్యాసాలను ప్రదర్శించారు.'శతక శంఖారావం'లో భాగంగా వేమన, సుమతీ శతకాల నుంచి ఎంపిక చేసిన 18 పద్యాలను 1,712 మంది ఒకేసారి పఠించి మరో గిన్నిస్ రికార్డును నెలకొల్పారు.

ఈ మూడు కార్యక్రమాలకు సంబంధించిన అధికారిక గిన్నిస్ ధ్రువపత్రాలను గిన్నిస్ ప్రతినిధి మైకేల్ ఎంప్రిక్ సిలికానాంధ్ర నిర్వాహకులకు అందజేశారు.దీంతో మొత్తం 13 గిన్నిస్ వరల్డ్ రికార్డులను సాధించినట్లు సిలికానాంధ్ర సంస్థ నిర్వాహకులు తెలిపారు.

**తెలుగు మూలాలను కాపాడుతున్నారు :**

తెలుగు మూలాలను మరిచిపోకుండా కాపాడడంతో పాటు భవిష్యత్తు తరాలకు సిలికానాంధ్ర సంస్థ అందిస్తున్నదని కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా

హాజరైన శాన్ ఫ్రాన్సిస్కో కౌన్సిల్ జనరల్ డాక్టర్. శ్రీకర్ రెడ్డి కొనియాడారు. పద్య ఉద్యమానికి సిలికానాంధ్ర సంస్థ వ్యవస్థాపకుడు ఆనంద్ కూచిబొట్ల శ్రీకారం చుట్టారని ప్రముఖ రచయిత జొన్నవిత్తుల రామ లింగేశ్వరరావు అభినందించారు. భారతీయ కళలకు సిలికానాంధ్ర చిరునామాగా నిలిచిందని ఇల్లినాయిస్ కాంగ్రెస్ మెన్ రాజా కృష్ణమూర్తి అన్నారు. మన వారసత్వ సంపద గొప్ప తనాన్ని తెలియజేయాలనే సంకల్పంతో రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన సాంస్కృతిక చారిత్రక అంశాలను ప్రదర్శించామని ఆనంద్ కూచిబొట్ల అన్నారు. రజతోత్సవాలు విజయవంతం కావడానికి సహకరించిన వారికి సిలికానాంధ్ర అధ్యక్షురాలు తనుగుల సత్యప్రియ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రముఖ వైద్యుడు డాక్టర్. హనిమి రెడ్డి లక్కిరెడ్డి, మాజీ ఎంపీ డా. యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ , మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య,ఏపీ నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ తదితరులను జీవన సాఫల్య పురస్కారాలతో సత్కరించారు.











# ఘనంగా జరిగిన ఆటా మహాసభలు

ప్రతి రెండేళ్లకు ఒక్కసారి నిర్వహించే అమెరికా తెలుగు సంఘం మహాసభలు ఈ సంవత్సరం బాల్టిమోర్, మేరీల్యాండ్‌లో జూలై 31 నుంచి ఆగస్టు 2 వరకు మూడు రోజుల పాటు అత్యంత వైభవంగా ఘనంగా జరిగింది. అమెరికా నలుమూలల నుంచి వేలాది మంది తెలుగు ప్రజలు, ఇండియానుంచి పలువురు ప్రముఖులు, వ్యాపారవేత్తలు, వైద్యులు,






యువత, కళాకారులు ఒకే వేదికపై కలుసుకుని తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలు, సేవా భావాన్ని చాటిచెప్పారు. మూడు రోజుల పాటు నిర్వహించిన ఈ మహాసభల్లో సాంస్కృతిక కార్యక్రమాలు, వ్యాపార సదస్సులు, వైద్య, విద్య, సాంకేతిక, యువజన, మహిళా సాధికారత, సాహిత్య, ఆధ్యాత్మిక కార్యక్రమాలు విశేష ఆదరణ పొందాయి. తెలుగు వారసత్వాన్ని భావితరాలకు చేరవేసేలా రూపొందించిన ప్రతి కార్యక్రమం ప్రేక్షకులను ఆకట్టుకుంది. సినీ, సంగీత, సాహిత్య రంగాలకు చెందిన ప్రముఖుల ప్రదర్శనలు, సంగీత విభావరి, నృత్య ప్రదర్శనలు, వినోద కార్యక్రమాలు సభలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

అమెరికా తెలుగు సంఘం (ఆటా) 19వ మహాసభలు మేరీల్యాండ్‌లోని బాల్టిమోర్‌లో బ్యాంక్వెట్ విందుతో ఘనంగా ప్రారంభమయ్యాయి. తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు, సేవా కార్యక్రమాలు, నాయకత్వ స్ఫూర్తిని ప్రతిబింబిస్తూ ప్రారంభమైన ఈ మహాసభలకు అమెరికా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో తెలుగు ప్రముఖులు, సామాజిక నాయకులు, రాజకీయ ప్రతినిధులు, కళాకారులు, వ్యాపారవేత్తలు హాజరయ్యారు. మహాసభల ప్రారంభ కార్యక్రమంలో మేరీ ల్యాండ్ లెఫ్టినెంట్ గవర్నర్ అరుణా మిల్లర్ పాల్గొని ఆటా కార్యవర్గంతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం కీలక ప్రసంగం చేశారు. అమెరికాలో



తెలుగు మూలాలున్న ఏకైక లెఫ్టినెంట్ గవర్నర్‌గా గుర్తింపు పొందిన అరుణా మిల్లర్ తన ప్రసంగంలో భావితరాల అవసరాలను అర్థం చేసుకుని నేటి తరం పెద్దలు పౌర బాధ్యతలు విస్మరించకుండా పనిచేయాలని కోరారు. ఎన్నికల ప్రక్రియలో భాగస్వాములు కావాలని, భవిష్యత్తును తీర్చిదిద్దడంలో తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మహాసభల నిర్వహణలో అధ్యక్షుడు జయంత్ చల్లా, కన్వీనర్ శ్రీధర్ బాణాల, నేషనల్ కోఆర్డినేటర్ శరత్ వేముల, తదుపరి అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించనున్న సతీష్ రామసహాయం రెడ్డి కీలక పాత్ర పోషిస్తున్నారు. తెలుగు సమాజాన్ని ఒకే వేదికపైకి తీసుకురావడం, యువతలో సేవా భావాన్ని పెంపొందించడం, అమెరికాలో తెలుగువారి ప్రాధాన్యం మరింత పెరిగేలా చేయడం ఈ మహాసభల ప్రధాన లక్ష్యాలని జయంత్ పేర్కొన్నారు. అమెరికాలో ఆఫ్రికన్ అమెరికన్ అయిన ఏకైక గవర్నర్‌గా మేరీల్యాండ్ గవర్నర్ వెస్ మూర్ గుర్తింపు పొందారని, ఘజాలా హష్మీ, సుహాస్ సుబ్రహ్మణ్యం, కన్నన్ శ్రీనివాసన్, జె.జె. సింగ్ వంటి భారతీయ మూలాలున్న అమెరికన్ రాజకీయ నాయకుల సేవలను ఆమె ప్రస్తావిస్తూ, ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని వివరించారు. ఆటా మహాసభలకు తెలంగాణ నుంచి పలువురు ప్రముఖులు హాజరయ్యారు. తెలంగాణ ఎమ్మెల్సీ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆటా కార్యక్రమాలను అభినందించారు.

బ్యాంక్వెట్ విందులో భాగంగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన ప్రముఖులకు అవార్డులు ప్రదానం చేశారు. ప్రేమ్ సాగర్ రెడ్డి, పరమేష్ భీమ్ రెడ్డి, భువనేష్ బూజాల, హన్మత్ రెడ్డి తదితరులు పలువురికి అవార్డులు అందజేశారు . విద్యా, వైద్యం, క్రీడలు, సేవ, వ్యాపార, సాహిత్య, పరిశోధన రంగాలకు చెందిన ప్రముఖులను సత్కరించారు. అవార్డు అందుకున్న వారిలో కొప్పుల నరసింహ రెడ్డి, రామ్







మట్టపల్లి, గౌతమ్ అమర్నేని, కిరణ్ చుక్కపల్లి, సతీష్ కట్టుల, డా. రమ్య చిత్రాంగద, అక్షర దేవల్లి, అశోక్ చింతకుంట --- మాధవి సోలేటి, వందన దేవులపల్లి, గురు సుధీర్ రావు, రవికాంత్ రెడ్డి, బాలా రెడ్డి ఇందుర్తి, హరనాథ్ పొలిచెర్ల, రవీందర్ రెడ్డి రెగట్టి, శశి గుండాల, ఎన్.ఎం. శ్రీనివాస్ రెడ్డి, ఈషా నాగిరెడ్డి, నితీష్ సుదినిలు ఉన్నారు.

ఆటా మహాసభలకు తెలంగాణ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు, వేన్ స్టేట్ యూనివర్సిటీ బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ సభ్యుడు సన్నీ రెడ్డి, చెవిరెడ్డి భాస్కరరెడ్డి తదితరులు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. శనివారం కార్యక్రమంలో తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పాల్గొననున్నారు. ఈ బ్యాంక్వెట్ విందులో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. బాలీవుడ్ ఫ్యాక్టరీ, పరంపర, ఇషితా గ్రూపుల నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించాయి. తెలుగు కళలు, సంప్రదాయాలను ప్రతిబింబించే ఈ ప్రదర్శనలు సభికులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆరెంజ్ స్ట్రీట్ సంగీత విభావరితో శుక్రవారం వేడుక ముగిసింది. గాయని సునీత వ్యాఖ్యాతగా వ్యవహరించారు. నటుడు రాజేంద్ర ప్రసాద్, నాట్స్ చైర్మన్ కిషోర్ కంచర్ల, నిర్మాత దిల్ రాజు, శ్రీముఖి, రీతూ వర్మలు హాజరయ్యారు.

మేరీల్యాండ్ రాష్ట్రం బాల్టిమోర్ వేదికగా జరుగుతున్న ఆటా 19వ మహాసభల రెండో రోజు వేడుకలు సందడిగా సాగింది. అమెరికాలోని వివిధ రాష్ట్రాలతో పాటు తెలుగు రాష్ట్రాల నుంచి వేలాది మంది హాజరయ్యారు. రెండో రోజు రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని అమెరికాలో తెలుగు వారి స్ఫూర్తిని కొనియాడారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, టీడీపీ, వైఎస్ఆర్సీపీ నుంచి ముఖ్యనాయకులు బాంక్వెట్ హాల్ మీటింగు కు హాజరై ప్రసంగించారు. సినీ ప్రముఖులు రాజేంద్ర ప్రసాద్, పూజా హెగ్డే , రీతూ వర్మ రెండో రోజు సమావేశాల్లో పాల్గొన్నారు.









## దుబాయ్ లో నూతన భారత కౌన్సిల్ జనరల్‌గా ఇమ్మడి విష్ణువర్ధన్ రెడ్డి

దుబాయ్ లో భారత కౌన్సిల్ జనరల్‌గా తొలి తెలుగు అధికారిగా వరంగల్ కు చెందిన ఐఎఫ్ఎస్ 2008 బ్యాచ్ కి చెందిన అధికారి ఇమ్మడి విష్ణువర్ధన్ రెడ్డి నియమితులయ్యారు. భాద్యతలు స్వీకరించిన అనంతరం తొలి అధికారిక సమావేశంలో వరల్డ్ తెలుగు ఐటీ కౌన్సిల్ (ఔ×ుజ) చైర్మన్ సందీప్ కుమార్ మక్తాల నేతృత్వంలోని ప్రతినిధి బృందాన్ని ఆయన కలిశారు. సమావేశంలో కృత్రిమ మేధా, సెమీ కండక్టర్లు , స్టార్ట్ ప్ లు, డిజిటల్ టెక్నాలజీ తదితర రంగాల్లో ఇండియా యూఏఈ మద్య పరస్పర సహకారంను బలోపేతం చేసేందుకు చర్చించినట్లు ఔ×ుజ తెలిపింది. ప్రతినిధి బృందంలో దుబాయ్ కి చెందిన పారిశ్రామిక వేత్తలు తోట రామ్ కుమార్ , ఎస్ వి రెడ్డి, పూర కృష్ణ తదితరులు ఉన్నారు.





## 'మిస్ జార్జియా టీన్ యూఎస్ఏ' విజేతగా భారతీయ అమెరికన్ కిరణ్ రెడ్డి

అమెరికాలోని జార్జియాలో నివాసముంటున్న కిరణ్ రెడ్డి (18) ఇటీవల జరిగిన మిస్ జార్జియా టీన్ యూఎస్ఏ ( Miss Georgia Teen USA 2026) పోటీల్లో విజేతగా నిలిచి కిరీటం దక్కించుకున్నారు. ఈ టైటిల్ గెలుచుకున్న తొలి భారతీయ అమెరికన్ గా చరిత్ర సృష్టించింది. ఆగస్టులో మియామిలో జరగనున్న మిస్ టీన్ యూఎస్ఏ పోటీలకు జార్జియా తరపున ప్రాతినిధ్యం వహించనున్నారు. మూడేళ్ల క్రితం స్థానిక కౌంటీ లో అందాల పోటీల్లో పాల్గొనడంతో తన ప్రస్థానం మొదలైంది అని అనతి కాలంలోనే మిస్ జార్జియా టీన్ యూఎస్ఏగా నిలిచానని చెప్పారు. ఆగస్టు లో జరిగే మిస్ టీన్ యూఎస్ఏ పోటీల్లో పాల్గొనే ఈమె దేశ వ్యాప్తంగా 50 మంది పోటీదారులను ఎదుర్కోవాల్సి వుంటుంది.

## ఖతార్‌లో భారత రాయబారిగా తెలుగు వ్యక్తి శ్రీకర్ రెడ్డి నియామకం

ఖతార్‌లో భారత రాయబారిగా తెలుగు వ్యక్తి, సీనియర్ దౌత్యవేత్త కొప్పుల శ్రీకర్ రెడ్డిని కేంద్ర ప్రభుత్వం నియమించింది. ఆయన నియామకంపై భారత విదేశాంగ శాఖ ఓ ప్రకటన విడుదల చేసింది. భువనగిరి జిల్లాకు చెందిన ఈయన కాకతీయ మెడికల్ కాలేజీలో వైద్య విద్యను అభ్యసించారు. 2001 బ్యాచ్ ఐఎఫ్ఎస్ అధికారి అయిన శ్రీకర్‌రెడ్డి హైదరాబాద్‌లో ప్రాంతీయ పాస్‌పోర్టు అధికారి మొదలుకొని ఐక్యరాజ్య సమితి వరకు వివిధ హోదాలలో పని చేశారు. ప్రస్తుతం అమెరికాలోని శాన్‌ఫ్రాన్సిస్కోలో కాన్సుల్ జనరల్‌గా పనిచేస్తున్నారు. ప్రస్తుతం ఖతార్ లో భారత రాయబారి గా వున్న విపుల్ స్థానంలో శ్రీకర్‌రెడ్డి భాద్యతలు స్వీకరించనున్నారు. శ్రీకర్‌రెడ్డి నియామకంపై ఖతార్‌లోని ప్రవాసీ తెలుగు సమాజం సంతోషం వ్యక్తం చేసింది.








# షార్లెట్ లో వైభవంగా TTA మెగా వేడుకలు... ఘనంగా శ్రీ శ్రీనివాస కల్యాణం, అలరించిన కీరవాణి మ్యూజికల్ కాన్సర్ట్... 31000 వేలమంది హాజరు

నార్త్ కరోలినా లోని షార్లెట్ నగరం వేదికగా జరిగిన టీటీఏ మెగా వేడుకలు 2026 సూపర్ సక్సెస్ అయ్యాయి. మొదటి రోజు బాంకెట్ డిన్నర్ కు మంచి స్పందన లభించింది. ప్రముఖ ప్రవాస తెలుగు వారు, ఇండియా నుండి వచ్చిన ప్రముఖ సినీ రాజకీయ ప్రముఖుల తో సందడిగా సాగింది , యాంకర్స్ సుమా, రవి, లావణ్య ప్రోగ్రామ్ ని మంచిగా నిర్వహించారు. కన్వెన్షన్ రెండోరోజు ఉదయం నిర్వహించిన 'శోభా యాత్ర' ప్రవాస తెలుగువారిలో నూతన ఉత్సాహాన్ని నింపింది. ఈ పండుగ వాతావరణంలో జరిగిన శోభా యాత్రతో కన్వెన్షన్ ప్రారంభం అట్టహాసంగా సాగింది.తెలుగు వారి సంస్కృతిని ప్రతిబింబించేలా మహిళలు సంప్రదాయ దుస్తుల్లో, బతుకమ్మలను ధరించి శోభా యాత్రలో పాల్గొన్నారు. అమెరికా, భారత జాతీయ జెండాలను చేతబూని, 'టీటీఏ యూత్ కమిటీ' బ్యానర్లతో యువత ప్రదర్శించిన యాత్ర అందరినీ ఆకట్టుకుంది. సంప్రదాయ వాయిద్యాలైన డోలు, సన్నాయి వాయిద్యాల నడుమ జరిగిన ఈ యాత్ర, చార్లెట్ వీధుల్లో తెలుగుదనాన్ని చాటిచెప్పింది. కార్యక్రమనికి హాజరైన ప్రముఖులు సందేశాన్ని అందించారు ఈ వేడుకలకలను అద్భుతంగా నిర్వహిస్తున్న కార్యవర్గ సభ్యులను ప్రశంసించారు. ప్రముఖ దర్శకులు సందీప్ రెడ్డి వంగా, రాంగోపాల్ వర్మ ప్రసంగించారు. సినీ దర్శకుడు దిల్ రాజు, హీరోయిన్ మీనాక్షి చౌదరి, శ్రీ విష్ణు, సందీప్ కిషన్, నవీన్ పొలిశెట్టి , ప్రముఖ వైద్యులు డా. నాగేశ్వర్ రెడ్డి, డా. గురవారెడ్డి వేడుకలకు హాజరై ప్రసంగించారు. టిటిఏ ఫౌండర్ డా. పైళ్ల మల్లారెడ్డిని, టిటిఏ పూర్వ ప్రెసిడెంట్ వంశీ రెడ్డి, హరినాథ్ పొలిచెర్ల , మహేందర్ రెడ్డి ముసుగు,ఘనంగా సన్మానించారు, బ్యూటీ పేజెంట్ విజయవంతంగా నిర్వహించారు. ప్రముఖ సంగీత దర్శకుడు వందేమాతరం శ్రీనివాస్, నల్గొండ గద్దర్ నర్సన్న , రసమయి బాల కిషన్ గాయకులు బృందం తమ తెలంగాణ పాటలతో అలరించారు. ఆరెంజ్ బ్యాండ్ మ్యూజిక్ అద్భుతంగా ఆకట్టుకుంది. ప్రముఖ సంగీత దర్శకులు ఎమ్ ఎమ్ కీరవాణి మ్యూజిక్ ప్రోగ్రామ్ ఆలరించినది , మరియు వేడుకలకు హాజరైన ప్రముఖులను ఘనంగా సన్మానించారు.


















టిటిఏ వేడుకల్లో భాగంగా చివరిరోజు శ్రీనివాస కల్యాణం వైభవంగా నిర్వహించారు. సంప్రదాయ పద్ధతిలో పూజా కార్యక్రమాలు నిర్వహించి కల్యాణం నిర్వహించారు. చాలామంది ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి కల్యాణంలో పాల్గొని వేద పండితుల ఆశీర్వాదం తీసుకున్నారు. తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ ప్రెసిడెంట్ నవీన్ రెడ్డి మల్లిపెద్ది , కన్వీనర్ ప్రవీణ్ చింత, టీటీఏ వ్యవస్థాపకులు డా. పైళ్ల మల్లారెడ్డి, అడ్వజరీ కౌన్సిల్ చైర్ డా. విజయ్ పాల్ రెడ్డి, కోచైర్ డా. మోహన్ రెడ్డి పటోళ్ల , సభ్యులు భరత్ రెడ్డి మాదాడి, వంశీ రెడ్డి కంచరకుంట్ల , శ్రీని అనుగుల సారధ్యం మరియు సలహాలతో కన్వెంన్షన్ 2026 అట్టహాసంగా నిర్వహించారు సుమారు 31000 వేలమంది మూడు రోజుల మెగా కన్వెంన్షన్ కు హాజరయ్యారని ఇది సూపర్ సక్సెస్ అని నిర్వాహకులు ఆనందం వ్యక్తం చేశారు.









## బ్రిటన్ లో ఆండీ బర్న్‌హమ్ తన కొత్త కేబినేట్‌లో భారత సంతతి వ్యక్తులకు కీలక పదవులు

బ్రిటన్ కొత్త ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన ఆండీ బర్న్‌హమ్ తన కొత్త కేబినేట్ ను ఆవిష్కరించారు. అయితే లేబర్‌పార్టీకి చెందిన ముగ్గురు భారత సంతతి ఎంపీలకు ఆయన ప్రభుత్వంలో కీలక పదవులు దక్కాయి. ఆ జాబితాలో కనిష్క నారాయన్, సత్‌వీర్ కౌర్, హర్‌ప్రీత్ ఉప్పల్ ఉన్నారు. కనిష్క నారాయన్‌కు కేబినెట్‌లో చోటు దక్కింది. బ్రిటన్ సర్కారులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ శాఖకు తొలి మంత్రిగా నియమితులయ్యారు. సత్‌వీర్ కౌర్, హర్‌ప్రీత్ ఉప్పల్ అత్యున్నత ప్రభుత్వ హోదాలో నియమితులయ్యారు. వీరితో పాటు శ్రీలంక తమిళ సంతతికి చెందిన హిందూ ఎంపీ ఉమా కుమరన్ ఆ దేశ విదేశీ ఆఫీసులో జూనియర్ మంత్రి పదవి దక్కించుకున్నారు. కీర్ స్టార్మర్ ప్రధానిగా ఉన్న సమయంలో సీమా మల్హోత్రా, ప్రీత్ కౌర్ గిల్ మంత్రులుగా చేశారు. ఇప్పుడు వాళ్లు వెనక బెంచీలకు వెళ్లిపోయారు. కనిష్క నారాయన్ బీహార్‌లోని ముజాఫర్‌పూర్‌లో జన్మించారు. ఆయన ఫ్యామిలీ వేల్స్‌కు వలసవెళ్లింది.గ్లామోర్గన్ సీటు నుంచి ఆయన ఎంపీగా ఎన్నియ్యారు. గతంలో సైన్స్, ఇన్నోవేషన్, టెక్నాలజీ శాఖ కార్యదర్శిగా చేశారు. సత్‌వీర్ కౌర్ సౌతాంప్టన్ నుంచి ఎంపీ అయ్యారు. 2024 జూలైలో పార్లమెంట్‌కు తొలిసారి ఎన్నికయ్యారు. ఆమె పేరెంట్స్ పంజాబ్‌కు చెందినవారు. సౌతాంప్టన్‌లో చీరల షాపు ఉండేది. మినిస్ట్రీ ఫర్ ఈక్వాలిటీస్‌లో సహాయ మంత్రిగా చేశారు. హోంశాఖలో కూడా సెక్రటరీగా చేశారు. పార్లమెంటరీ సెక్రటరీగా కూడా ఆమె కొంత కాలం చేశారు. 2025 సెప్టెంబర్ నుంచి ఫిబ్రవరి 2026 వరకు ఆమె మెటర్నిటీ లీవ్‌లో ఉన్నారు. హర్‌ప్రీత్ ఉప్పల్ హడ్డర్స్‌ఫీల్డ్ నుంచి ఎన్నికయ్యారు. అసిస్టెంట్ విప్‌గా నియమితులయ్యారు. పార్లమెంటరీ బిజినెస్‌కు చెందిన ఆదేశాలు ఇస్తుంటారు. ఓటింగ్ సమయంలో ఎంపీలకు కీలక ఆదేశాలు ఇస్తారు. గతంలో ఆమె గ్రేటర్ మాంచెస్టర్ మేయర్ క్యాంపేన్‌లో బర్న్‌హమ్‌తో కలిసి పనిచేశారు.

## తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ (TTA)నూతన అధ్యక్షుడిగా సహోదర్ పెద్దిరెడ్డి

అమెరికాలోని తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ (టిటిఎ) 2027--2028 సంవత్సరాల నూతన అధ్యక్షుడిగా సహోదర్ పెద్దిరెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకుడు పైళ్ల మల్లారెడ్డి, అడ్వైజరీ కౌన్సిల్ సభ్యులు, ఎగ్జిక్యూటివ్ కమిటీ, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్, వివిధ చాప్టర్ల ప్రతినిధులు ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.
సంస్థ అభివృద్ధికి సహోదర్ పెద్దిరెడ్డి గతంలో అందించిన సేవలను గుర్తుచేసిన నాయకులు, ఆయన నాయకత్వంలో టిటిఎ మరింత బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రవాస తెలంగాణ తెలుగు సమాజాన్ని మరింత ఏకతాటిపైకి తీసుకువచ్చేలా ఆయన పనిచేస్తారని, విద్య, సేవా కార్యక్రమాలు, సాంస్కృతిక పరిరక్షణ, యువత భాగస్వామ్యానికి ప్రాధాన్యం ఇస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.
ఈ సందర్భంగా పలువురు సభ్యులు మాట్లాడుతూ, సహోదర్ పెద్దిరెడ్డి అధ్యక్ష పదవీకాలంలో టిటిఎ కొత్త లక్ష్యాలను చేరుకొని, ఉత్తర అమెరికాలో తెలంగాణ తెలుగు ప్రజలకు మరింత చేరువయ్యే కార్యక్రమాలను చేపడుతుందని పేర్కొన్నారు. ఆయనకు అన్ని వర్గాల సభ్యులు సంపూర్ణ సహకారం అందించి, సంస్థను మరిన్ని విజయాల వైపు నడిపించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు టిటిఏ ప్రతినిధులు, సభ్యులు, ప్రవాస తెలుగువారు శుభాకాంక్షలు తెలిపారు.



# ‘ఇరుముడి’ లో రెండు రకాల లుక్స్‌తో రవితేజ





ఒకవైపు నోటిలో కత్తితో, మరోవైపు అయ్యప్ప మాల ధరించి... ఇలా రెండు రకాల లుక్స్‌లో రవితేజ కనిపించనున్న చిత్రం ‘ఇరుముడి’. శివ నిర్వాణ దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ ఎర్నేని, వై. రవిశంకర్ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ చిత్రంలో రవితేజ సరసన ప్రియా భవానీశంకర్ హీరోయిన్‌గా నటించగా, ఆయన కుమార్తెగా బేబీ నక్షత్ర నటించింది. ఈ నెల 21న ‘ఇరుముడి’ చిత్రం విడుదల కానుంది.


ఇప్పటివరకు వచ్చిన ప్రమోషనల్ కంటెంట్‌తో సినిమాపై బజ్ క్రియేట్ చేసిన మేకర్స్.. ఇప్పుడు అతిపెద్ద ప్రమోషనల్ అప్‌డేట్‌కు సిద్ధమయ్యారు. అదే ‘ఇరుముడి’ థియేట్రికల్ ట్రైలర్. ‘ఇరుముడి’ నుంచి వచ్చిన ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై పాజిటివ్ వైబ్స్‌ను తీసుకొచ్చింది. దీంతో ట్రైలర్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. కుటుంబ భావోద్వేగాలు, భక్తి అంశాలతో పాటు రవితేజకు సంబంధించిన మాస్ ఎలివేషన్స్‌ను ట్రైలర్‌లో ఎలా చూపించారనేది ఆసక్తికరంగా మారింది. “ఇరుముడి’లో రవితేజ ఇప్పటివరకు ఏ సినిమాలో కనిపించనంత ఫ్యామిలీ ఓరియంటెడ్ క్యారెక్టర్‌లో కనిపిస్తారు. ముఖ్యంగా తన కుమార్తెతో ఆయనకు ఉండే అనుబంధం ప్రేక్షకుల హృదయాలను హత్తుకుంటుంది. కుటుంబ బంధాలు, భావోద్వేగాలు ప్రధానంగా సాగే ఈ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉంటుంది” అని దర్శక--నిర్మాతలు తెలిపారు. మాస్ మహారాజా రవితేజ కథానాయకుడిగా తెరకెక్కుతున్న తాజా చిత్రం ‘ఇరుముడి’. ‘నిన్ను కోరి’, ‘టక్ జగదీష్’ వంటి చిత్రాలతో తనదైన గుర్తింపు తెచ్చుకున్న శివ నిర్వాణ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు.

మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంపై ఇప్పటికే ప్రేక్షకుల్లో మంచి ఆసక్తి నెలకొంది.ఇప్పటివరకు సినిమాకు సంబంధించి విడుదలైన పోస్టర్లు, గ్లింప్స్, ఇతర ప్రచార చిత్రాలు ప్రేక్షకుల నుంచి పాజిటివ్ రెస్పాన్స్‌ను అందుకున్నాయి. ముఖ్యంగా కుటుంబ కథాంశానికి భక్తి అంశాలను జోడించి సినిమాను రూపొందిస్తున్నట్లు తెలుస్తుండటంతో ‘ఇరుముడి’పై అంచనాలు మరింత పెరిగాయి.

# మహేశ్‌బాబు బర్త్‌డే స్పెషల్ .. వారణాసి నుంచి ఫస్ట్‌లుక్ రిలీజ్



సినీప్రియులంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఎస్ఎస్ రాజమౌళి వారణాసి చిత్రం నుంచి రెండు ప్రత్యేకమైన స్టిల్స్‌ను మహేశ్‌బాబు పుట్టినరోజు సందర్భంగా చిత్రబృందం విడుదల చేసింది. ఈ స్టిల్స్‌లో మహేశ్ రుద్ర గా నేచురల్ లుక్‌లో తొలిసారి ప్రపంచానికి కనిపించారు. పాలసంద్రంలో శేషపాన్పుపై సేదతీరే శ్రీమహావిష్ణువులా దట్టమైన అడవి మధ్యలో ఒక వెదురు తెప్పపై విశ్రాంతి తీసుకుంటున్న రుద్రను ఓ స్టిల్‌లో చూడొచ్చు. కెన్యాలోని మసాయి మారా మైదానంలో జిరాఫీలు, క్రూరమృగాల మధ్య నిలబడి, వెనక్కి చూస్తున్న రుద్రను మరొక స్టిల్‌లో చూడొచ్చు. రుద్ర పాత్ర తీరుతెన్నుల్ని ఆవిష్కరించేలా ఈ రెండు స్టిల్స్ కనిపిస్తున్నాయి. వారణాసి సినిమా సోల్‌ని కూడా సూచాయగా ఈ స్టిల్స్ చెబుతున్నాయి. కాలాన్ని దాటి ప్రపంచాన్ని చుట్టి వచ్చే ఓ వ్యక్తి ప్రయాణమే ఈ సినిమా అని మేకర్స్ చెబుతున్నారు.ప్రియాంక చోప్రా కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో పృథ్వీరాజ్ సుకుమారన్ ప్రతినాయక పాత్రను పోషిస్తున్న విషయం తెలిసిందే. వచ్చే ఏడాది ఏప్రిల్ 7న సినిమా విడుదల కానున్నది. ఈ చిత్రానికి సంగీతం: ఎంఎం కీరవాణి, నిర్మాణం: శ్రీదుర్గా ఆర్ట్స్, షోయింగ్ బిజినెస్.




# రణబీర్ కపూర్ ‘రామాయణం’ మురిపిస్తుందా?

భారతీయ సినీ చరిత్రలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతున్న ‘రామాయణం’ చిత్రం తొలి ట్రైలర్ విడుదలైంది. దర్శకుడు నితేశ్ తివారీ రూపొందిస్తున్న ఈ చిత్ర ట్రైలర్‌ను ఇటీవల విడుదల చేశారు. “ఇక్కడి నుంచే మహాకావ్యం ప్రారంభమవుతోంది” అనే ట్యాగ్‌లైన్‌తో వచ్చిన ఈ ట్రైలర్‌లో అయోధ్య వైభవం, అరణ్యవాసం, లంక నగరం, రామ-రావణ యుద్ధాన్ని అత్యాధునిక విజువల్ ఎఫెక్ట్స్‌తో ఆవిష్కరించారు. కథను పూర్తిగా వెల్లడించకుండా ఆసక్తిని పెంచేలా ట్రైలర్‌ను రూపొందించారు.ట్రైలర్‌లో రావణుడిగా యష్, శ్రీరాముడిగా రణబీర్ కపూర్ ప్రధాన ఆకర్షణగా నిలిచారు. సీత పాత్రలో సాయి పల్లవి, లక్ష్మణుడిగా రవి దూబే కనిపించగా, రామ-రావణుల మధ్య జరిగే ధర్మ-అధర్మ పోరాటాన్ని ప్రభావవంతంగా చూపించారు. ఆస్కార్ విజేతలు హాన్స్ జిమ్మర్, ఏఆర్ రెహమాన్ అందించిన నేపథ్య సంగీతం ట్రైలర్‌కు మరింత బలం చేకూర్చగా, డీఎన్ఈజీ రూపొందించిన విజువల్ ఎఫెక్ట్స్ హాలీవుడ్ స్థాయి నాణ్యతను గుర్తు చేస్తున్నాయి. శ్రీరాముడి వనవాసం, సీతాపహరణం, లంకేశ్వరుడిపై సాధించే ధర్మ విజయం నేపథ్యంతో వస్తున్న ఈ ఎపిక్ డ్రామాను రెండు భాగాలుగా ప్లాన్ చేశారు. మొదటి భాగం 2026 దీపావళికి రానుండగా.. రెండవ భాగం -రామాయణ్ పార్ట్ 2-ను 2027 దీపావళి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. ఇటీవల విడుదలైన ఈ చిత్ర ట్రైలర్‌కు ప్రపంచవ్యాప్తంగా సామాజిక మాధ్యమాల్లో అపూర్వమైన స్పందన లభించింది. విజువల్ ఎఫెక్ట్స్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్.. తారాగణం లుక్స్ ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. ఈ చిత్రంలో హనుమంతుడిగా సన్నీ డియోల్, కైకేయిగా లారా దత్తా, శూర్పణఖగా రకుల్ ప్రీత్ సింగ్, మండోదరిగా కాజల్ అగర్వాల్, దశరథుడిగా అరుణ్ గోవిల్‌తో పాటు పలువురు ప్రముఖులు నటిస్తున్నారు.

జటాయువు పాత్రకు అనుపమ్ ఖేర్ గాత్రదానం చేశారు. దీపావళి సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న ఈ చిత్రం భారతీయ పురాణ గాథను ప్రపంచ స్థాయి సాంకేతికతతో ప్రేక్షకుల ముందుకు తీసుకురానుందని సినీ వర్గాలు భావిస్తున్నాయి.


SUPADHA
CREATING LANDMARKS
GAMYA™
TOGETHERMENT HOMES AT TELLAPUR
The Upgrade You Need
3 & 4 BHK
CORNER APARTMENTS
(2430 - 3855. Sft)
₹2.25Cr*
Onwards
MODEL FLAT
READY TO VIEW
RERA NO. P01100007536
*T&C APPLY
EV Charging For Every Flat
Low Density Living
Temp. Controlled Swimming Pool
Aluminum Windows & French Doors
1.5Lakh+ Sft Amenities Space
Bio Metric Smart Door Lock
TELLAPUR
ORR EXIT NO. 2
+91 8879 555 111/222


Geethika
SUPADHA
CREATING LANDMARKS
Ultra Luxury
5BHK VILLAS
358 - 1080SQ.YDS
HANDOVER
DEC - 2026
60+ ACRES
Project
344
Units
6 ACRES
Greenery
5 VILLAS per acre
Low Density Living
MODEL VILLA READY
+91 99899 99853/57
KOLLUR
2mins From ORR Exit No.2